ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవాబ్‌పేట, ఏప్రిల్ 1 : ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దాయపంతులపల్లిలో సోమవారం నిర్వహించిన బొడ్రాయి, విగ్రహ ప్రతిష్ఠా ఉత్సవాలకు ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసిందన్నారు. ఆలయాలు అభివృద్ధి చెందాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్, గోపాల్‌గౌడ్, లక్ష్మయ్య, కృష్ణయ్య, చెన్నయ్య, భోజయ్యాచారి, రవి, కృష్ణగౌడ్, తిరుపతయ్య ఉన్నారు.

ఓటమి భయంతోనే విమర్శలు

- సీఎంను విమర్శించేస్థాయి డీకే అరుణకు లేదు..
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 1 : సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించేస్థాయి డీకే అరుణకు లేదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే సీఎంను విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే ఆమెకు సహకరించడం లేదన్నారు. డీకే అరుణ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. పూటకో పార్టీ మారే అరుణకు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి పేర్లు ఎత్తే అర్హత కూడా లేదని మండిపడ్డారు. మరోసారి సీఎంపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మాజీ చైర్మన్ రాధాఅమర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు అనిత, పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్ అలీ, సాయిబాబా, ఫయాజ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ మోసం

- మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

మిడ్జిల్, ఏప్రిల్ 1 : అధికారంలోకి వచ్చాన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీఎస్ గార్డెన్‌లో మిడ్జిల్, ఉర్కొండ మండలాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వ మేనని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మద్దత్తు ఇచ్చి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యకర్తలు గ్రామస్థాయిలో పార్టీ ను బలోపితం చేయలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన పథకాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం అమలు కానీ హామీలు ఇచ్చిందని, నేడు ఆచరణలో విఫలమైదన్నారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీదే అధికారం అన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ ఉప్పరి చిన్న చెన్నయ్య తండ్రి ఉప్పరి వెంకటయ్య వయస్సు 40 సం॥లు, నివాసం ఇం.నెం. 1-82/A, మద్దిగట్ల గ్రా॥, భూత్పూర్ మం॥ వద్దగల విస్తీర్ణం ఎ. 8-03 గుం॥ల ఒరిజినల్ డాక్యుమెంట్ 1694/1978, తేది 28-12-1978 మరియు పై సదరు ఆస్తి కొరకు రెక్టిపికేషన్ ఒరిజినల్ డాక్యుమెంట్ తేది: 28-03-2024న అతను మద్దిగట్ల నుండి భూత్పూర్ మండల కేంద్రానికి బైక్‌పై ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నారు. సర్టిఫికేట్ పోయిన డాక్యుమెంట్‌ను ఎంత వెదికినా అవి దొరకలేదని వారు తెలియజేసారు. పై డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికితే దానిని నాకు అందజేయగలరు.

SYED FAQURUDDIN B.Com., LL.B(Spl)
Advocate & Notary, Appointed by Govt. of T.S
H.No. 1-10-30, Shashab Gutta, Mahabubnagar. Cell:9849177932.

గిరిజనుల సంక్షేమానికి కృషి

- కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 1 : గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేల సహకారంతో మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలి

- అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట, ఏప్రిల్ 1 : వరి కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం సింగారం చౌరస్తా సమీపంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు బయటి మార్కెట్‌లో కాకుండా కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. జిల్లాలో మొత్తం 123 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. శనివారం మరిన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ దేవదాస్, పీఏసీసీఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

భూత్పూర్, ఏప్రిల్ 1 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు కోరారు. సోమవారం మండలంలోని మద్దిగట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 190 కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో 87, ఐకేపీ ఆధ్వర్యంలో 98, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 4, మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకారశాఖ అధికారి పద్మ, సీఈవో రత్నయ్య, ఏఈవో లక్ష్మి, సిబ్బంది వెంకటేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

దేవరకద్ర, ఏప్రిల్ 1 : రైతులు సాగు చేసిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సహకార సంఘం సీఈవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌లో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన, తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని, అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, వ్యక్తిగత బ్యాంకు బుక్ జిరాక్స్‌లు, సాగు పత్రము వెంట తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏవో రాజేంద్ర అగర్వాల్, మార్కెట్ కార్యదర్శి జయలక్ష్మి పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని సింగిల్ విండో భవనంలో వ్యవసాయశాఖ అధికారులు, సింగిల్‌విండో అధికారులు సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు ధర రూ. 2,203, సాధారణ రకానికి రూ.2,183 ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సుజాత, గోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్లు, సీఈవో వెంకట్రాములు, జిల్లా నాయకులు సూర్య మోహన్, గొల్ల కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

గోటూర్‌లో..

ధన్వాడ, ఏప్రిల్ 1 : మండలంలోని గోటూర్‌లో ధన్వాడ సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని విండో సీఈవో వెంకట్రాములు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు బాలరాజు, కిష్టన్‌గౌడ్, నర్సింహులు, కృష్ణయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, ఏప్రిల్1 : మండలంలోని హిందూపూర్, మురహరిదొడ్డి గ్రామాల్లో తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎంపీవో రాములు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు కాకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లాభం పొందాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మారెమ్మ, ఏపీ ఎం బస్వరాజ్, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

తిప్రాస్‌పల్లిలో..

ఊట్కూర్, ఏప్రిల్ 1: మండలంలోని తిప్రాస్‌పల్లిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ శాఖ మానిటరింగ్ అధికారి షాకీర్ పాషా, పీఏసీసీఎస్ చైర్మన్ హుస్సేన్ రైతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 1 : అడ్డాకులలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో, చిన్నమునుగల్‌చేడ్, తిమ్మాయిపల్లి, బలీదుపల్లి, వర్నె గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీవో నర్సింహులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో శ్రీనివాసులు, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఏపీఎం సుధీర్‌తోపాటు ఆయా గ్రామాల ఏఈవోలు, వీవోలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

ధన్వాడ : మరికల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

దేవరకద్ర : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు ప్రాధాన్యం

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట వేసినట్లు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రితోపాటు ఎంబీటీ అధినేత అంజద్ ఉల్లాఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సంక్షేమ కోసం అల్లాను ప్రార్థించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్‌కమిటీ వైర్మన్ అబ్దుల్ రహమాన్, అడ్వకేట్ అబ్దుల్లా, బీఆర్ఎస్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ రవికిషన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రంగోళి పోటీలు

పాలమూరు, ఏప్రిల్ 1 : మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యశాలలో భాగంగా సోమవారం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జీవ వైవిధ్య సంరక్షణపై వివిధ కళాశాలల విద్యార్థులు మాట్లాడారు. మానవజాతి అంతరించకుండా ఉండాలంటే ప్రకృతిపై మన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ అన్నారు. అనంతరం రంగోళి పోటీల్లో విద్యార్థులు పాల్గొనగా విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యశాల కన్వీనర్ అమీనాముంతాజ్, జహాన్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

కేజీబీవీ విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్

కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీఈవో రవీందర్

పాలమూరు, ఏప్రిల్ 1 : ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని కేజీబీవీ విద్యార్థులకు మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీలో ఎంసెట్ ఉచిత కోచింగ్ క్యాంప్‌ను డీఈవో రవీందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచింగ్‌ను వినియోగించుకొని విద్యార్థులు ఎంసెట్లో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నెల రోజులు నాణ్యమైన భోజనంతోపాటు కోచింగ్ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఎం బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా జెండర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు టెట్ మినహాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ నాయకులు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 1 : 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న టీచర్లు సైతం టెట్ రాయాలని షరతు విధించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు, మండల గౌరవ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మక్తల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రాకేశ్, తపస్ మండల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **FAREEDA BEGUM** W/o **ABDUL RAHMAN**, R/o H.No. 8-5-TE0001,Teachers Colony, Near Water Tank, Mahabubnagar Dist, my old name is **FARIDA BEGUM** W/o **MOHAMMED ABDUL RAHMAN.** I have changed name as **FAREEDA BEGUM** W/o **ABDUL RAHMAN**

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విద్యార్థులకు బహుమతులు

చెక్కును అందజేస్తున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత

పాలమూరు, ఏప్రిల్ 1 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. యూనివర్సిటీ పరిధిలోని వనపర్తి, గద్వాల పీజీ కళాశాల అధ్యాపకులు కలిసి సోమవారం పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ.69,500లను చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు డా.రవికుమార్, డా.అర్జున్‌కుమార్, డా.కరుణాకర్‌రెడ్డి, డా.శ్రీధర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

5న ఉగాది కవి సమ్మేళనం

పాలమూరు, ఏప్రిల్ 1 : మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించి పురస్కారాల ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, శాంతారెడ్డి తెలిపారు. 5వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ బిల్డింగ్‌లో ఉదయం 10 గంటలకు సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ కవి, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు ఆచార్య కశిరెడ్డి వెంకట్‌రెడ్డి సభాధ్యక్షుడిగా, ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, విశిష్ట అతిథిగా ప్రముఖ న్యాయవాది మనోహర్‌రెడ్డి, గౌరవ అతిథులుగా జిల్లా విశ్రాంత విద్యాశాఖ అధికారి డా.విజయ్‌కుమార్, కాళోజీ అవార్డు గ్రహిత కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, తదితర కవులు పాల్గొననున్నట్లు తెలిపారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

నారాయణపేట/నారాయణపేటరూరల్, ఏప్రిల్ 1 : ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాం కోరారు. సోమవారం కోటకొండ గ్రామ శివారులోని నర్సంపల్లి చెరువు వద్ద పనిచేస్తున్న కూలీలతో వారు మాట్లాడారు. మూడు నెలలుగా కూలీల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలన్నారు. కూలి రూ.300 ఉందని, కొలతలతో సంబంధం లేకుండా రూ.600 ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాలకృష్ణ, దస్తప్ప పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ 5కే రన్

5కే రన్‌లో పాల్గొన్న సీఐ, ఎంఈవో, విద్యార్థులు

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 1 : ఓటు విలువ తెలుసుకోండి.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ పోలీసు, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలో 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎర్రస్త్యం మీని స్టేడియం నుంచి నేతాజీ చౌరస్తా వరకు పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖాధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి, ఎంఈవో మంజులాదేవి మాట్లాడారు. పద్దెనిమిది ఏండ్లు వయస్సు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 1 : మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి వాగు నుంచి మహబూబ్‌నగర్‌కు ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్లను పట్టుకున్నట్లు జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి తెలిపారు. అయ్యవారిపల్లి వాగు నుంచి మహబూబ్‌నగర్‌కు ఐదు ఇసుక టిప్పర్ల ద్వారా సోమవారం తరలిస్తుండగా పట్టుబడిన టిప్పర్లకు రవాణాకు సంబంధించిన వివరాలు అనుమానాస్పదంగా ఉండడంతో ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తరలించి, మైనింగ్‌శాఖాధికారులకు అప్పగించినట్లు సీఐ పేర్కొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

- ఎంపీడీవో దేవన్న

తాగునీటి సమస్యను పర్యవేక్షిస్తున్న అధికారులు

మహ్మదాబాద్, ఏప్రిల్ 1 : మండలంలో తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని ఉమ్మడి గండీడ్ ఎంపీడీవో దేవన్న తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని రాంకొండ కాలనీ, ఇతర ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై పర్యవేక్షించారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని రాంకొండ కాలనీవాసులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యం

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 1 : కృషి, పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చని ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మండలంలోని శాసప్‌పల్లికి చెందిన జయశ్రీ కృష్ణయ్య కుమార్తె రాజేశ్వరి తెలంగాణ గురుకుల ఉపాధ్యాయుల ఎన్నిక పరీక్షల్లో టీజీటీ ఇంగ్లిష్, సాంఘికశాస్త్రం రెండు పోస్టులకు ఎంపికైంది. సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికతో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్, మోహన్, నారాయణ, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

3న ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్ టౌన్, ఏప్రిల్ 1 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 3న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు అంబదాస్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మక్తల్ లయన్స్ క్లబ్ భవనంలో ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. అర్హులకు ఏనుగొండలోని రాం రెడ్డి కంటి దవాఖానలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ చేస్తారని చెప్పారు. కంటి పరీక్షలకు వచ్చే వారి వయస్సు 50 ఏండ్లకు మించి ఉండాలని, రేషన్, ఓటరు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

‘మెడికల్’ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి

- మెరిట్ ప్రకారం రోస్టర్ పద్ధతిన నియమించాలి
- పేట కలెక్టర్ శ్రీహర్ష

ఉద్యోగుల నియామకంపై సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 1 : మెడికల్ కళాశాలలోని పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగులను ఎంపిక చేయాలని కలెక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మెడికల్ కళాశాల కోసం తాత్కాలిక ఉద్యోగుల నియామకంపై సోమవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎంపిక కమిటీలో కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎంహెచ్‌వో, వెటర్నరీ, సోషల్ వెల్ఫేర్ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఎంతమంది ఉద్యోగులు అవసరమో తెలుసుకున్నారు. మెర